


జై గురుదేవ్

ఆనంద ఋషి ఫౌండేషన్

# సహజ ఆనంద యోగ

# గురువాణి



సేకరణ : విజయానంద్ జి

❖ కల కనేవాడు - నిర్గుణుడు.

కలలోని వాడు - సగుణుడు.

❖ నిమిషం నిమిషార్ధం వా జ్ఞానినో ధ్యాన చింతయా ।

క్రతు కోటి సహస్రాణం ధ్యానమేకం విశిష్యతే ।।

తాత్పర్యం :-

నిమిషం గానీ, అరనిమిషం గానీ 'ధ్యానం' చేస్తే వెయ్యి కోట్ల క్రతువులు చేసిన ఫలం వస్తుంది. కాబట్టి ధ్యానం ఎంతో విశిష్టమైనది .

❖ శిష్యుడు:- దేవుడు ఎందుకు జగత్తును సృష్టించాడు?

గురువు:- ప్రశ్నయే తప్పు. దేవుడే జగత్తు .

❖ మనసు గుట్టు తెలుసుకో, విశ్వం గుట్టు తెలుస్తుంది.

❖ నీ అనుభవం శాస్త్ర ప్రమాణానికి సరిపోతే సరిపోనీ.

తేడా వస్తే వదలాల్సింది శాస్త్ర ప్రమాణాన్నే. నీ అనుభవాన్ని కాదు.

❖ ఆలోచనలే ఉండకూడదు అనుకోవడం కూడా ఓ ఆలోచనే.

ఆలోచించడం - ఆలోచించకపోవడం, ఈ రెండింటికీ అతీతమైనది 'ధ్యానం'.